# సదాశివ పేట శక్తినగర్ కాలనీ రోర్డు నిర్మాణం చేయాండి



- కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ పిర్యాదు
- అధికారుల నిర్లక్ష్యం విడాలి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం శక్తి నగర్ కాలనీరాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలో రోడ్స్ అబివృద్ధి కి నిధులు మంజూరు చేస్తున్నా అధికారుల నిర్లక్ష్యం వల్లే అభివృద్ధి కుంటు పడుతుందని సదాశివపేట పట్టణ శక్తి నాగర్ కాలనీ వాసులు పేర్కొన్నారు. గడిచిన 13 ఏండ్లుగా పాలకులకు అధికారులు బస్తీ లో రోర్డ్స్ ఏర్పాటు చేయాలనీ అనేక వినతులు సంబంధిత అధికారులు పిర్యాదులు చేశామని కాలనీ వాసులు పేర్కొన్నారు. సోమవారం శక్తి నగర్ కాలనీ వాసులు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కలసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మున్సిపాలిటీ లో బెట్టర్ మెంట్ చార్జీలు ఇండ్ల నిర్మాణం లో అన్నీ రకాల ట్యాక్స్ కట్టిన ప్రజా సమస్యలు తీర్చడం లో విఫలం చేందుతున్నారన్నారు. 13 ఏండ్లుగా రోడ్స్ లేక నిత్యం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. కాలనీ లో పాఠశాలకు విద్యార్థులు,దేవాలయం వెళ్లలేని పరిస్థితి ఉంద న్నారు. రోర్డ్ పనులు చెపట్టాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పనులు చేపట్టడం లో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. వేంటనే రోర్డ్ పనులు చేపట్టాలని కోరారు.

# సైబర్ నేరాలకు అప్రమత్తతే ప్రధాన ఆయుధం :తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ప్రస్తుత కాలంలో సాంకేతికతను వినియోగిస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్న పరిస్థితుల్లో, మెదక్ జిల్లా తూప్రాన్ సబ్ డివిజన్ ప్రజలకు అప్రమత్తతే ప్రధాన రక్షణ అని సూచించారు. ఇటీవల ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెట్ మోసాలు, యూపీఐ మోసాలు, లోన్ యాప్ ఫ్రాడ్లు పేరుతో నకిలీ లాభాలను చూపించి, అమాయక ప్రజల కష్టార్జిత సొమ్మును దోచుకుంటున్నారని తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియా ద్వారా పంపే ఏపీకె ఫైళ్లు డౌన్‌లోడ్ చేసుకుంటే, వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న కొత్త పద్ధతులు %-% ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ మోసం, నకిలీ వెబ్‌సైట్లు, స్టాక్ మార్కెట్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్‌లో నకిలీ ఆఫర్లు వంటి వాటిగా గుర్తించబడ్డాయి. ముఖ్యంగా యువత ఈ మోసాలకు ఎక్కువగా గురవుతున్నారని, మాయమాటలకు నమ్మి డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లలో, మొదట ఎక్కువ లాభాలు వస్తా యని చూపిం చి, ఒకసారి డబ్బులు పెట్టాక తిరిగి తీసుకోవాలని ప్రయత్నిస్తే ఇస్తారనే హామీ లేకుం డా పోతుందని ఉదాహరణగా చెప్పారు. అలాగే సోషల్ మీడియాలో వస్తున్న పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లకు స్పందించకూడదని హెచ్చరించారు.ఒకవేళ మోసపోయినట్లయితే వెంటనే గోల్డెన్ అవర్ లోనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయడం ప్రతి బాధితుడి మొదటి కర్తవ్యమని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తూప్రాన్ సబ్ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# చదువుకున్న వారే అధికంగా సైబర్ నేరలకు గురవుతున్నారు : సీఐ రంగా కృష్ణ

- సైబర్ నేరలకు మోసపోయి పరువు కోసం బయటకి రాని బాధితులు ఎందరో.
- అధిక డబ్బులకు ఆశపడి ఉన్న డబ్బులు పోగొట్టుకుంటున్నారు.




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్న పరిస్థితుల్లో, మెదక్ జిల్లా తూప్రాన్ సర్కిల్ ప్రజలకు అప్రమత్తతే ప్రధాన రక్షణ అని తూప్రాన్ సీఐ రంగా కృష్ణ సూచించారు. ఇటీవల ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెట్ మోసాలు, యూపీఐ మోసాలు, లోన్ యాప్ ఫ్రాడ్లు పేరుతో నకిలీ లాభాలను చూపించి, అమాయక ప్రజల కష్టార్జిత సొమ్మును దోచుకుంటున్నారని తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియా ద్వారా పంపే ఏపీకె ఫైళ్లు డౌన్‌లోడ్ చేసుకుంటే, వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రస్తుతం సైబర్ నేరగాళు వినియోగిస్తున్న కొత్త పద్ధతులు %-% ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ మోసం, నకిలీ వెబ్‌సైట్లు, స్టాక్ మార్కెట్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్‌లో నకిలీ ఆఫర్లు వంటి వాటిగా గుర్తించబడ్డాయి. ముఖ్యంగా యువత ఈ మోసాలకు ఎక్కువగా గురవుతున్నారని, మాయమాటలకు నమ్మి డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లలో, మొదట ఎక్కువ లాభాలు వస్తాయని చూపించి, ఒకసారి డబ్బులు పెట్టాక తిరిగి తీసుకోవాలని ప్రయత్నిస్తే ఇస్తారనే హామీ లేకుండా పోతుందని ఉదాహరణగా చెప్పారు. అలాగే సోషల్ మీడియాలో వస్తున్న పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లకు స్పందించకూడదని హెచ్చరించారు.ఒకవేళ మోసపోయినట్లయితే వెంటనే గోల్డెన్ అవర్‌లోనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి లేదావెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయడం ప్రతి బాధితుడి మొదటి కర్తవ్యమని తూప్రాన్ సీఐ రంగా కృష్ణ తూప్రాన్ సర్కిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శంకర్పల్లి మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఇన్చార్జ్ ఎంపీడీవో గోపాలకృష్ణ



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్రాష్ట్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ ఆదేశాలను అనుసరించి మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక సభ్యుల ఎన్నికల 2025 నిర్వహణలో భాగంగా సోమవారం శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులతో ఇంచార్జ్ ఎంపీడీవో గోపాలకృష్ణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల పోలింగ్ స్టేషన్ ల వివరాలు, ఓటర్ల వివరాలపై అభ్యంతరాలపై సమీక్షించారు. మండలంలో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయన్నారు. 70 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. మండలంలో మొత్తం 37,798 ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ల వివరాలు, ఓటర్ల జాబితాపై ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఎలాంటి అభ్యంతరాలు తెలుపు లేదని ఇంచార్జ్ ఎంపీడీవో చెప్పారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బి. రాములు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు విష్ణు పంతులు వాసుదేవ్ కన్నా, మండల బిజెపి అధ్యక్షులు లీలావతి బయన్న, ఎమ్మార్పీఎస్ నుండి ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ గిరిరాజు, ఏపీవో నాగభూషణం పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ ఆదేశాలతో కలెక్టరేట్ ముట్టడి



మేడ్చల్ వాస్తవ తెలంగాణ

మేడ్చల్ మండల కేంద్రం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలనే డిమాండ్ తో పద్మశ్రీ మంద



కృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు చలో కలెక్టరేట్ కు మేడ్చల్ మండల ఇంచార్జ్ డబిల్పురం పరశురామ్ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మేడ్చల్ మండల వివిద గ్రామాల నుండి తరలి వెళ్లిన వికలాంగులు వృద్దులు వితంతువులు మరియు చేయూత పెన్షన్ దారులు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి బాల నరసింహ కో ఇన్చార్జ్ జీడిపల్లి శివకుమార్ జీడిపల్లి రామకృష్ణ గడ్డం రాజ్ కుమార్ మాందల యాదగిరి గుండ్ల పోచంపల్లి మహేష్ మల్లికార్జున్ బొందల కుమార్ జనార్ధన్ బిక్షపతి అనిల్ సాయిలు కుమార్ పాల్గొన్నారు

# చందిప్ప మరకత శివాలయంలో శివలింగానికి పూజలు చేసిన హీరో సురేష్.

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దంలో చాణుక్య రాజు లు ప్రతిష్టించిన మరకత శివలింగానికి హీరో సురేష్ సోమవారం అభిషేకం, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చని పొలాల మధ్య శివాలయం ఉందని తెలిపారు. ఈ మరకత శివలింగానికి పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రధాన అర్చకులు సాయి శివ, ప్రమోద్ హీరో సురేష్ కు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.



# నాగారం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



- హాజరైనా కీసర సిఐ ఆంజనేయులు, మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవండా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి (సెప్టెంబర్ 5వ తేదీన సెలవు రోజు కావున) ఈ రోజు నాగారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యులు రాములు, ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి, అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమం ప్రారంభించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉపన్యాసం ఇచ్చారు. అడ్వకేట్ శ్రీనివాస్, గణేష్ మాట్లాడుతూ మేం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో స్థిర పడ్డాం. మేము చదివిన పాఠశాలకు తిరిగి ఏమైనా ఇవ్వాలనే ఉద్దేశంతో ఛాలెంజ్ ట్రోఫీ నీ ప్రవేశ పెట్టాం. పోయిన ఏడాది కీసర పాఠశాల కి ఈ ట్రోఫీ దక్కింది. (2024-25) ఈ సంవత్సరం మండలం లో ప్రథమ స్థానంలో నిలిచినందుకు ట్రోఫీనీ బహుకరించారు. వచ్చే ఏడాది కూడా నిలుపు కావాలని కోరారు. ముఖ్య అతిథి చంద్రా రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే చదువు కోవాలని పెద్దయిన తరువాత చదువు విలువ తెలిసినా చదవ లేమని, ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉండాలని అన్నారు. కీసర మండల సి ఐ ఆంజనేయులు మాట్లాడుతూ డ్రగ్స్, ఫోన్ కి ఎడిక్ట్ అవ్వవద్దని పిలుపు ఇచ్చారు. విద్యార్థులు అందరికీ 6నెలల్లో షూస్ ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు రవీందర్, బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బోడ శ్రీనివాస్, జ్యోతి, ఎస్ ఐ నాగరాజుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి అరవింద్ కుమార్, రఘు, శ్రీదేవి ,సుమతి %ూ%. సంధ్యా రాణి %దీ%. సంధ్యా రాణి, అజీజ్ అహ్మద్, మలోత్ నాయక్, వందన, పద్మ, వరమ్మ,సత్యశ్రీ, సరిత, సంజయ్ రాణి, అర్చన, సుప్రజ,పాండురంగారెడ్డి గాయత్రీ, అర్చన, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు క్లర్క్ జాయ్ మెర్సీ వాలంటీర్ శ్రీవిద్య, పావని, పవిత్ర అటెండర్ లక్ష్మీ, సంధ్య లు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామ మాజీ సర్పంచ్ పాడవు శ్రీనివాస్ జన్మదిన వేడుకలకు హాజరైన జడ్పీ మాజీ చైర్మన్ అనిత రెడ్డి..



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్శంకర్ పల్లి మండలం గోపులారం గ్రామ మాజీ సర్పంచ్ మాజీ రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు పొడవు శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ఆయన గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత రెడ్డి హాజరయ్యారు. మాజీ చైర్మన్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ తన జన్మదిన సందర్భంగా పేదల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వారికి డాక్టర్లతో వైద్య పరీక్షలు చేయించి, ఉచితంగా మందులు అందించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు రానున్న రోజుల్లో మరిన్ని చేసుకొని పేద ప్రజల కోసం పొడవు శ్రీనివాస్ పాటు పడాలని కోరారు. కాగా తన జన్మదిన సందర్భంగా మాజీ సర్పంచ్ గ్రామంలోని 500 మంది మహిళలకు ఉచితంగా చీరలను అందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు. సంగారెడ్డి ఎమ్మెన్నార్ ఆసుపత్రికి చెందిన డాక్టర్లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

# సూరారం పోలీసుల కృషికి, కృతజ్ఞతలు తెలిపిన




- 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్
- ప్రశాంతంగా ముగిసిన వినాయక నవరాత్రులు

కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..



వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసి, ప్రజలు ఎటువంటి భయం లేకుండా గణపయ్య పూజలో పాల్గొనేలా కృషి చేసిన పోలీసుల త్యాగాన్ని 130వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా అభినందించారు. మేడ్చల్ ఏ సీ పీ శంకర్ రెడ్డి మార్గదర్శకత్వంలో, సూరారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ నవరాత్రుల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. సబ్‌ఇన్స్పెక్టర్లు మురళి గౌడ్, రాజు, కృష్ణ, కృష్ణ నాయక్, నీలిమా మేడం, ఇతర సిబ్బంది పగలు-రాత్రి తేడా లేకుండా శ్రమించి ప్రశాంత వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్ పటేల్ మాట్లాడుతూ %-% “ప్రజలు సుఖశాంతులతో పండుగ జరుపుకోవడానికి తమ కుటుంబాలను మర్చిపోయి సేవలందించిన పోలీసులు నిజంగా గొప్పవారని కృతజ్ఞతలు తెలియజేశారు. వారి కృషి వల్లే నవరాత్రులు ప్రశాంతంగా జరిగాయి” అని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున పోలీసు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, వారి కృషి గుర్తుంచుకోవాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చందు, సీనియర్ నాయకులు గోగిఖర్ కరణ్, యూత్ నాయకులు జానీ, మనీ, తరుణ్, అభి, అమాల్ తదితరులు పాల్గొన్నారు.

